నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 3 సంచిక: 200 బుధవారం, 13 నవంబర్, 2024 పేజీలు - 4 వెల : 3/-




## రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

- ఆరోగ్యశాఖ దామోదర రాజనర్సింహా
- నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే, అమ్మేవారిపై కఠిన చర్యలు
- ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలి
- ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలి



హైదరాబాద్

నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టిం చేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, - మిగతా3లో

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు

- మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం
- కాంగ్రెస్ చేసిన మోసాలు చెప్పేందుకే తాను వచ్చానన్న కిషన్ రెడ్డి
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలు కాంగ్రెస్ అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
- మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలనుకుంటున్నారని విమర్శ



# పల్లెల్లో స్థానిక సందడి

- సంక్రాంతిలోపు గ్రామాల్లో కొత్త పాలకులు!
- మంత్రి పొంగులేటి ప్రకటనతో ప్రజల్లోకి ఆశావహులు
- రిజర్వేషన్లపై ఉత్కంఠ
- బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు
- వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల
- సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం



హైదరాబాద్

స్థానికసంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల అయినా పోటీలో ఉండేలా ఆశావాహు లు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్ని కల వాతావరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశా వాహ నేతలు సామాజికవర్గాల వారీగా లెక్కలు వేసుకుంటు న్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తరువాత అందుకు అనుగుణంగా ఆయా పంచాయతీలు,

## కాంగ్రెస్ ఎప్పటికీ ఆ తరగతులను ఎదగనీయదు




- ఇండియాను పరిపాలించడానికి తాము పుట్టినట్టు ఆ రాజకుటుంబం అనుకుంటుంది
- దళితులు, వెనుకబడిన తరగుతులు, ఆదివాసీలు ఎదగకుండా చేసింది
- మహారాష్ట్ర అభివృద్ధికి బీజేపీ భరోసా ఇస్తుంది
- ఒకటిగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం

## రేవంత్ నిన్ను వదలను


- ఢిల్లీలో కేటీఆర్ సవాల్
- రాహుల్ గాంధీ క్రోనీ క్యాపటలిజం, అవినీతి గురించి మాట్లాడుతున్నారు
- కొందరు పారిశ్రామికవేత్తలు అధికారవర్గానికి దగ్గరగా ఉండి లక్షల కోట్లు కొల్లగొడుతున్నారు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వందల కోట్ల రూపాయల కాంట్రాక్ట్‌ను తన సొంత బామ్మర్దికి అప్పగించారు





## దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

- దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది
- దేశం డ్రోన్ హబ్ మారడం భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది
- మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారతదేశం కార్యక్రమానికి గణనీయంగా దోహదపడుతుంది
- 2029 నాటికి తాము రూ.50 వేల కోట్ల రక్షణ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశిస్తున్నాం
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## భూములను ఆక్రమిస్తున్న వక్ఫ్ బోర్డుకు ముకుతాడు

- కర్ణాటకలో గ్రామస్థుల ఆస్తులను వక్ఫ్ బోర్డు కబళిస్తోంది
- వక్ఫ్ బోర్డులో మార్పులను తాము వ్యతిరేకిస్తున్నట్టు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెబుతున్నారు
- జేఎంపీ-కాంగ్రెస్ లూటీ చేసిన సొమ్మును వెనక్కి రప్పిస్తాం
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



## పేటెంట్ల నమోదులో భారత్ దూకుడు

- వరల్డ్ టాప్-6లోకి ఎంట్రీ
- వినూత్న ఆవిష్కరణలపై మేధో హక్కులు కోరుతూ దరఖాస్తులు
- 2023లో భారత్ లో 64,480 దరఖాస్తులు దాఖలు
- ఈ జాబితాలో చైనా నెంబర్ వన్

# ఇక దబిడి...దబిడే

## ఇచ్చిన హామీలేంటి.? అమలు చేసిందేంటి.?

- అధికార కాంగ్రెస్‌ను నిలదీసేందుకు..భారీ కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది
- వన్ ఇయర్ టైమ్ ఇవ్వాలనే ఆలోచనతో ఎక్కువగా దూకుడు ప్రదర్శించడం లేదు బీఆర్ఎస్ నేతలు
- ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు అయిపోతుంది
- వచ్చే నెల 7వ తేదీ నాటికి ఏడాది పూర్తి చేసుకుంటుంది




హైదరాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా.. పెద్ద ఎత్తున నిరసనకు రెడీ అవుతోంది. ఇచ్చిన హామీలేంటి.? అమలు చేసిందేంటి.? అంటూ అధికార కాంగ్రెస్‌ను నిలదీసేం దుకు.. భారీ కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అపోజిషన్ రోల్‌లో తగ్గడం లేదు బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎక్స్‌పోజ్ చేస్తూనే ఉంది. అయితే వన్ ఇయర్ టైమ్ ఇవ్వాలనే ఆలోచనతో ఎక్కువగా దూకుడు ప్రదర్శిం చడం లేదు బీఆర్ఎస్ నేతలు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు అయిపోతుంది. వచ్చే నెల



### రౌడీయిజం, గుండాయిజం చేస్తే..

# తాట తీస్తాం

- వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని
- ఈ అమానుష కాండకు పాల్పడిన కుట్రదారులు ఎవరో విచారణ చేస్తున్నాం
- అన్ని విషయాలు త్వరలోనే బయటకు వస్తాయి
- ఏ అంశాన్ని రాజకీయం చేయాలనే ఆలోచన తమకు లేదు
- ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు

హైదరాబాద్

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటన నేపథ్యంలో రౌడీయిజం, గుండాయిజంతో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తే ఊరుకునేది లేదని ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు హెచ్చరించారు. మంగళవారం సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా .

## భవన నిర్మాణ కార్మికునీ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన

### – బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని శ్రీనివాస్ నగర్ లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా దుర్గాప్రసాద్ అనే కార్మికుడు గోవా కట్టెలు కడుతుండగా అకస్మాత్తుగా పైనుంచి కిందకి పడిపోయాడు నడుముకి బలమైన గాయాలు కావడంతో అక్కడ ఉన్న కాంటాక్ట్ వెంకటేష్ నిర్లక్ష్యం వల్లే ఏలాంటి సేఫ్టీ లేకుండా భవన నిర్మాణ పనులు చేయించడం వల్ల ఇలాంటి కార్మికులకు గాయాలు ప్రాణాలు పోతున్న పట్టించుకోని భవన నిర్మాణ దారులు... భవన నిర్మాణ కార్మికుడు దుర్గ ప్రసాద్ కి తగ్గిన నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు చాలా ఆందోళన చెందడం జరిగింది... భవన నిర్మాణ పనులు చేస్తున్న దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన తోటి మిత్రుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు న్యాయం చేస్తాడని తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కర్మకుడికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ కాంటాక్ట్ వెంకటేష్ తో మాట్లాడి, దుర్గ ప్రసాద్ భవన నిర్మాణ కార్మికునికి రావాల్సిన నష్టపరిహారం, హాస్పిటల్ ఖర్చులు ఇవ్వాలని, మొత్తం హాస్పిటల్ ఖర్చులు 30,000, మరియు నష్టపరిహారం 70,000, మొత్తం ఒక లక్ష రూపాయలు, వాళ్ల కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది.. దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో వచ్చి ఒక దేవుడులా మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలి సదాశివపేట్ పొట్టి శ్రీరాములు గల్లిలో వాటర్ ప్లాంట్ లో సమావేశము నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ భవాని నిర్మాణ కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నవంబర్ 24 ఆదివారం రోజున సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం ఎదురుగా టీఎన్జీవో భవనంలో వన నిర్మాణ కార్మిక సంఘం 3 వ జిల్లా మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించాలి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అమలు చేస్తున్న ప్రమాద బీమా రూ. 6,30,000/–ల నుండి రూ. 5 లక్షలకు తగ్గించి సహజ మరణం బీమా రూ. 1,30,000/–లు, శాశ్వత అంగవైకల్యం రూ. 5 లక్షలు, 25 లక్షల మందికి పైగా భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికులు ఉంటే, 15.9 లక్షల మంది బోర్డులో రెన్యువల్ చేసుకున్న వర్కర్స్ మాత్రమే ఉన్నట్లు, ప్రీమియం ఎక్కడనుండి చెల్లిస్తారనేది స్పష్టంగా చెప్పలేదు. ఈ నిర్ణయం వెల్ఫేర్ బోర్డు నిధులను బిల్డింగ్ కార్మికులకు అందకుండా చేసి భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టి పెద్ద పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టటం కోసమే ప్రభుత్వం టెండర్లకు ఆహ్వానిస్తున్నదిAITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూలి 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధనల ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించి వారి ఆమోదంతోనే బోర్డు నిధులను ఖర్చు చేయాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా అడ్వైజరీ కమిటీని నియమించకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం తన ఇష్టానుసారంగా రూ. 1,005 కోట్లు సివిల్ సప్లై శాఖకు, రూ. 500 కోట్లు బిసి సబ్లన్కు, సిఎస్సి వైద్య పరీక్షల పేరుతో రూ. 300 కోట్లు, ఐటిఐ పేరుతో రూ. 325 కోట్లు, ఆయుష్మాన్ భారత్కు రూ. 92 కోట్లు మొత్తం రూ. 2,222 కోట్లకు పైగా నిబంధనలకు విరుద్ధంగా దుబారా చేసింది. నేడు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం, పేద, బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, బడుగు బలహీనవర్గాలకు చెందిన నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వటం తగునా భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా, ప్రభుత్వమే బోర్డు ద్వారా కార్మికులకు నేరుగా అందించాలని బోర్డు నిధులు దుర్వినియోగం కాకుండా అడ్వైజరీ కమిటీని నియమించి సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి చదివించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు ఏఐటీయూసీ జిల్లాసహకార దర్శి వెంకట్రాజ్యం సి ప్రవీణ్ బి లక్ష్మీపిల్లి శ్రీకాంత్ గోపాల్ రమేప్రాములు లక్ష్మి సుగుణ రేణుక తదితరులు పాల్గొన్నారు. సదాశివపేట్ పొట్టి శ్రీరాములు గల్లిలో వాటర్ ప్లాంట్ లో సమావేశము నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సదాశివపేట మండల అధ్యక్షులు రమేష్ కార్యదర్శి శంకరప్ప మండల నాయకులు ఆర్ లక్ష్మి బుజ్జమ్మ జిల్లా నాయకులు పిల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద విజయవంతంగా పూర్తి చేసిన సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నా- బీసీవై పార్టీ




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం ఢిల్లీ : జంతర్ మంతర్ వద్ద సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నాను విజయవంతంగా పూర్తి చేసిన– బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్, ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని స్వాతంత్ర సమరయోధుల నినాదాలను చేస్తూ సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నాను చేస్తుండగా ధర్నా చౌక్ నుండి స్పెషల్ డిపార్ట్మెంట్ పోలీస్ జితేందర్ ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ డిమాండ్ల వ్రాతపూర్వకమైన పత్రాలను ప్రధానమంత్రి మోడీ దృష్టికి, హోం శాఖ మంత్రి అమిత్ షా దృష్టికి, లోక్ సభ స్పీకర్ హోమ్ బిర్లా దృష్టికి మరియు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపతి మురుము దృష్టికి తీసుకెళ్లి రిసీవ్డ్ పత్రాల అక్నాలెజ్మెంట్లను తిరిగి తీసుకొచ్చి ఇచ్చారని ఇట్టి విషయంలో స్వతంత్ర సమరయోధులకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయం గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు లేనిది మనకు ఎక్కడిది ఈ స్వేచ్ఛ స్వతంత్రాలు అని కొనియాడుతూ స్వాతంత్ర సమరయోధులను గౌరవించి వారి యొక్క డిమాండ్లను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు లేనియెడల కాంటెస్టెడ్ ఎంపీలతో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ యొక్క సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నా కార్యక్రమంలో మహిళా సంఘాల చైర్పర్సన్ నిర్మల రాణి, బోధన్ పిరమిడ్ మాస్టర్ సాయిలు, పి ఎస్ ఎన్ ఎమ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. సంగమేశ్వర్, యువజన సంఘాల నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, వరంగల్ ధ్యానప్రచారకురాలు వరలక్ష్మి, మరియు విద్యా సంఘాల నాయకులు, సంఘసంస్కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాల సమావేశం



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు: మంగళవారం రోజు మంథని లోని బిజెపి కార్యాలయంలో జరిగిన భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో, సంస్థగత ఎన్నికల పెద్దపల్లి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ అయ్యన్నగారి భూమయ్య, గారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ లో ఎన్నికల ద్వారా పోలింగ్ బూత్ కమిటీలను బూత్ అధ్యక్షులు ద్వారా మండల అధ్యక్షులను వారి ద్వారా జిల్లా అధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియ బిజెపి పార్టీలో కొనసాగుతూ వస్తుందని అదే విధంగా ఇప్పుడు కూడా ఎన్నికలు నిర్వహించ నున్నని పార్టీ పటిష్టత కోసం బూత్ స్థాయి లో నిర్మాణం అయినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలు మొదలుకొని పార్లమెంట్ వరకు పార్టీ పరిపుష్టత సాధిస్తుందని అందుకే ప్రతి కార్యకర్త సంస్థగత ప్రక్రియలో భాగస్వామ్యులు కావాలని తెలియ జేశారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణకు నోచుకోని హామీలను ఇచ్చి అధికారంలకు వచ్చిందని వాటిని ఎండగడుతూ డిసెంబర్ మొదటి వారంలో ప్రజా సమస్యలపై అసెంబ్లీ వారీగా యాత్రలు నిర్వహించనున్నమని గత పాలకుల పరిపాలనకు కాంగ్రెస్ పరిపాలనకు తేడా ఏమీలేదని పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టుగా ఈ రాష్ట్ర ప్రజల పరిస్థితి తయారైందని ప్రజా అభీష్టం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు యాత్రలు చేపట్టనున్నమని తెలియజేశారు. పెద్దపల్లి జిల్లా సభ్యత్వ నమోదు ప్రభారీ ఆర్మూళ్ళ పోచం. జిల్లా ఎన్నికల సహాయాదికారి క్యాతం వెంకటరమణ, పోల్సని సంపత్ రావు, రామగుండం అసెబ్లీ ఇన్చార్జి కందుల సంద్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, మెర్గు హనుమంత్ గౌడ్, మచ్చగిరి రాము, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్యప్రకాష్, ఆదిరెడ్డి, మోహనరావు, నాంపల్లి రమేష్ మండల అధ్యక్షులు, ఇన్చార్జి లు, నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం అంతర్గం మండలం లో పలు వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు: రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. అంతర్గం మండలం వీసంపేట్ పొట్యల, సోమనపల్లి, మంగళవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ షాపుల ముందు ఫుట్ పాత్ అక్రమిస్తే చర్యలు..

### – ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు : కమిషనర్ గణేష్ రెడ్డి..




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణంలో దుకాణాల ముందు గల ఫుట్ పాత్ పై ఎలాంటి వస్తువులు కానీ, దుకాణాలు పెట్టడం దురాక్రమణ గా పరిగణించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. ఫుట్ పాత్ లు నిర్మించింది కేవలం ప్రజలు నడువడానికేనని తెలిపారు. షాప్ యజమానులు ఈ విషయం గమనించి వెంటనే దుకాణం ముందు పెట్టిన వస్తువులను షాప్ లోపల పెట్టుకొని వ్యాపారం చేయాలని సూచించారు. ఒక వేళ అలాగే వస్తువులు పెట్టితే సీజ్ చేసి మున్సిపల్ సిబ్బందితో ట్రాక్టర్ లో తరలిస్తామని హెచ్చరించారు. అలాగే వ్యాపారులకు ముఖ్య సూచన చేస్తూ ఎవరు కూడా ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పై విషయాల పై ఫోకస్ చేసి స్పెషల్ డ్రైవ్ చేసి షాప్ టూ షాప్ తనిఖీలు చేపడతాం అని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్ పాల్గొన్నారు.

## 15 నుంచి నవత నా శ్రీరామయ్యగా మహోత్సవం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి మండలం పసలవాదిలోని శ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు నవత నా శ్రీరామ యోగ మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. సంగారెడ్డి లోని ఎస్పీ రూపేష్ డిఎస్పి సత్తయ్య చేతుల మీదుగా కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు మంచి కార్యాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో మంచి కార్యం తలపెడితే వారికి మా సహకారాలు ఉంటాయని ఎస్పి రూపేష్ తెలిపారు.

## నేడూ ఈ ప్రాంతాలలో కరెంట్ కూ అంతరాయం...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 13.11.2024. బుధవారం ఈ కింది ఫీడర్లో నిర్వహణ పనుల కారణంగా ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. రాంపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ ఆర్టీసీ కాలనీ ఫీడర్ 11:00 ఉదయం నుండి 4:30 మధ్యాహ్నం వరకు ప్రజాసాయి గార్డెన్స్, హెవెన్ డౌన్ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, ఆర్టిసి కాలనీ, రెక్వెల్ఫోర్డ్ పాఠశాలలో కరెంట్ కూ అంతరాయం కలుగుతుంది అని సంబంధిత అధికారులు ఎస్. మురళీ క్రిష్ణ తెలిపారు.

## సంగారెడ్డి బైపాస్ రహదారి విస్తరణ ఏర్పాట్లు పరిశీలించిన జగ్గారెడ్డి.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం నుంచి బసవేశ్వర విగ్రహం వరకు పనులు కోట్ల రూపాయలతో బైపాస్ రహదారి విస్తరణ పనులను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మంగళవారం పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి అధికారులు పాలు సూచనలు చేశారు కార్యక్రమంలో హెచ్ఎండి అధికారులు పాల్గొన్నారు. రోడ్డు పక్కన ఉన్నటువంటి చిన్న చిన్న డెబ్బలు గాని షాపులు గాని తీసేయాలని ఆయన సూచించారు. రోడ్డు పనులలో ఇబ్బంది కలగకుండా ఉన్నటువంటి షాపులు మాత్రమే ఉండాలని వేరే వాటిని తొలగించాలని ఆయన సూచించారు. తర్వాత ఐబి లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైపాస్ రహదారి విస్తరణ ఏర్పాట్లను చానచికంగా పరిశీలించి అభివృద్ధి పనులను చేయాలని ఆయన సూచించారు. 12 కోట్ల రూపాయలతో బైపాస్ రహదారి విస్తరణ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అటు ప్రజలకు గాని ఇటు వ్యాపారస్తులకు గానీ ఇబ్బంది కలగకుండా చేయాలని అధికారులను కోరారు. గుంతలను పూడ్చి మరమ్మతులు చేసి రోడ్లను విస్తరణ చేసి బైపాస్ రోడ్డును వేగవంతం చేయాలని ఆయన సూచించారు.

## సంగారెడ్డి ఓపెన్ జిమ్పార్కులో విరిగిన జిమ్ పరికరాలు.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీలో ఓపెన్ జిమ్ పార్క్ పరికరాలు నిర్వాణ అధ్వానంగా మారిందని కాలనీవాసులు తెలిపారు. పరికరాలు పాడైన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. రోజు 20 నుంచి 30 మంది వరకు వాకింగ్ మరియు వ్యాయామం ఓపెన్ జిమ్ పరికరాలతో పనిచేసుకునే ఓల్డ్ ఏజ్ మరియు యంగ్ యువకులు కూడా వస్తుంటారు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు వాకింగ్ గాని వేమంగానే చేస్తుంటారు. అలాంటి పార్కులను అధికారులు పట్టించుకోవడంలేదని సాయి నగర్ ప్రజలు కోరుతున్నారు. సాయంత్రం వేళలో స్కూల్ విద్యార్థులు మరియు సాయి నగర్ నారాయణరెడ్డి కాలనీ స్త్రీలు కూడా వచ్చి ఒప్పందంలో చేస్తుంటారని వారు తెలిపారు. నాలుగు సంవత్సరాల నుంచి పార్కు గురించి మున్సిపల్ అధికారులకు ఎన్ని మాటలు విన్నవించుకున్న అసలు మీ పార్కు సంగారెడ్డి పరిధిలో లేదని చెప్పడం గర్వకారణం అని సాయి నగర్ ప్రజలు తెలపడం విడ్డూరమని తెలియజేశారు. సాయి నగర్ లో ఉన్నటువంటి కొంతమంది అనాలోచిత నిర్ణయం వల్లనే ఈ యొక్క పార్కు పాడు అవడానికి కారణం అవుతుందని వారు తెలిపారు. ఓల్డ్ ఏజ్ సాయి నగర్ వారందరూ తల వెయ్యి రూపాయల చొప్పున వేసి పార్కును శుభ్రంగా చేసుకొని త్వరలో రోజు ఉదయం పూట వాకింగ్ ట్రాక్ మరియు ఓపెన్ పరికరాలను ఒకటి ఒకటి బాగు చేసుకుంటున్నారని వారు తెలిపారు. ఇలాంటి అప్పుడు మున్సిపల్ అధికారులు పట్టించుకోని త్వరలోనే రూపొంది పాడైపోయిన పరికరాలను సరిచేయాలని అధికారులు పట్టించుకోవాలని వారు తెలిపారు.

## సామాన్య ప్రజలపై కూరగాయల నిత్యవసర వస్తువుల ధరల మోత.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... కూరగాయలు, పండ్లు, నూనెలు, ఇతరాత్ర నిత్యవసర ధరలు భారీగా పెరగడంతో అక్టోబర్లో రిటైల్ ద్రవయోర్బలం 14 నెలల గరిష్టానికి 6.21% గా నమోదయింది. ఇది ఆర్. బి. ఐ నిర్దేశించుకున్న 4% లక్ష్యం కంటే అధికం. అర్బన్ ప్రాంతాల బలం 6.62% నుంచి 5.2 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో 6.68% గా నమోదయింది ధరలమూత సామాన్యులపై పెను భారం మోపుతోంది. ఈ కూరగాయలు ఉన్న 80 నుంచి 100 పైని ఉన్నాయని నిత్యవసర వస్తువులు ఆయిల్ ధరలు 100 నుంచి 10050 పెరగడంతో అలాగే పప్పు దినుసులు అన్ని 10020 నుంచి 200 వరకు పెరగడం సామాన్యులపై భారం పెరుగుతుందని సామాన్య ప్రజలు భారీగా బాధపడుతున్నారు. నిత్యం పనిచేసే మాకు రెండు పూటలు వండుకోవడానికి కూడా పెరిగిన ధరలు గ్రామీణ ప్రాంతాల్లో గాని జిల్లాల్లో గాని ఈ పెరగడం అనేది ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి రాష్ట్ర గవర్నమెంటు గాని కేంద్ర గవర్నమెంట్ గాని రైతులకు సబ్సిడీలు ఇచ్చి కూరగాయలు పండించి పప్పు దినుసులు గాని ఫామాయిల్ గాని పండించాలని తెలపాలని ప్రజలు తెలిపారు. అసలు పండించిన వాటికే ధరలు లేకుండా లాభాలు లేకుండా ఉంటున్నామని రైతులు వాపోతున్నారు. ఇలాంటి అప్పుడు గవర్నమెంట్ పాటించుకుని సబ్సిడీలు ఇచ్చి అధిక ధరలకు తగ్గించాలని ప్రజలు తెలిపారు.

# సంగారెడ్డి బిటి రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ సిపిఐ..



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లాలో ధ్వంసమైన బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి అధికారులకు మంగళవారం సమర్పించారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా బీటీ రోడ్లు ధ్వంసం కావడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని రూట్లల్లో కంకర గుంతలు ఉండడంతో ప్రయాణమే నరకయాతనంగా మారిందని వారు తెలిపారు. ముఖ్యంగా సదాశివపేట నుండి సింగూరు వరకు వెళ్లాలంటే నడుచుకుంటూ పోవడమే మేలని కారు గాని బైకు గాని వెళ్లడం కష్టంగా ఉందని ఆయన తెలిపారు. పర్యాటక కేంద్రమైన సింగూర్ కు ఇలాంటి రోడ్డు ఉండడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. ఇలాంటి రోడ్లను కూడా మరమ్మత్త చేయలేని గవర్నమెంట్ ఉన్న ఒకటే లేకున్నా ఒకటే అని ఆయన డిమాండ్ చేశారు. బొబ్బిలి గ్రామం నుంచి సింగూరు వరకు వెళ్లాలంటే కళ్ళకు నీళ్లు వచ్చేలా ఉందని ఆయన తెలిపారు ఆత్మకూర్ రోడ్డు అయినా గుంతల మయంగా మారిందని ఆయన తెలిపారు.

వివిధ గ్రామాలకు వెళ్లాలంటే ఆటో నడపేవారు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. త్వరగా మరమ్మత్తులు వేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# అమీన్ పూర్: వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్




అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: జిల్లా రామచంద్రాపురం బీహెచ్ఎల్ గోకుల్ కల్చరల్ & వెల్ఫేర్ అసోసియేషన్ యాదవ సంఘం కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం శ్రీ కృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ యాదవ సంఘం అశోక్ నగరణ్ వారి ఆధ్వర్యంలో బీరంగూడలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయం వద్ద నిర్వహించిన పాల్గొన్నారు.

# మెదడు ఆరోగ్యానికి వీటిని తినండి?



మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా ఆకుకూరలను తీసుకోవడం చాలా అవసరం. తాజా పుదీనా వాసన మెదడు పనితీరు పెరగడానికి ఇంకా అలాగే చురుకుగా ఉండడానికి చాలా బాగా సహాయపడుతుంది. ఇంకా అదే విధంగా టమాటాల్లో ఉండే లైకోపిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ మెదడు పని తీరును దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ ను చంపే శక్తిని కలిగి ఉంటుంది. కాబట్టి టమాటాలను కూడా రోజు వారి ఆహారంలో తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే అరటి పండ్లలో మెదడు పెరుగుదలకు అవసరమయ్యే మాంగనీస్ అనేది పుష్కలంగా ఉండడం వల్ల ఆ పండ్లను తింటూ ఉండాలి. ఉదయం అల్పాహారం తప్పకుండా తీసుకోవాలి. అల్పాహారం తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు రోజు వారి పనులు కూడా చాలా చురుకుగా చేసుకోవచ్చు. ఇంకా అలాగే చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా చాలా ఎక్కువగా ఉంటాయి.మెదడును చురుకుగా ఉంచడంలో ఈ చేపలు ఎంతగానో ఉపయోగపడతాయి.మీ మెదడు చురుగ్గా ఉండి జ్ఞాపక శక్తి పెరగాలంటే వాల్ నట్స్ ను తీసుకోవాలి. ఎందుకంటే వీటిని తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తిని మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. ఇంకా అలాగే అవిసె గింజలు చూడడానికి చాలా చిన్నగా ఉంటాయి. కానీ ఇవి మెదడు ఆరోగ్యాన్ని ఇంకా మెదడు పనితీరును మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. వీటిని పెరుగు లేదా ఇతర ఆహార పదార్థాలతో కూడా కలిపి తీసుకోవచ్చు. ధాన్యంతో తయారు చేసిన ఆహారాలు, చిరు ధాన్యాలు ఇంకా క్వినోవా వంటివి మెదడుకు చాలా అద్భుతమైన ఆహారాలుగా పని చేస్తాయి. ఇంకా అదేవిధంగా ఓట్స్ లో కార్బోహైడ్రేట్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. మెదడుకు కావల్సిన శక్తిని అందించడంలో ఇవి ఎంతగానో సహాయపడతాయి. ఒక కప్పు ఓట్స్ ను ఇంకా అలాగే పండ్లు కలిపి తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు ఏకాగ్రత కూడా బాగా పెరుగుతుంది. శరీరం మొత్తం విస్తరించి ఉన్న రక్తనాళాలకు ఇంకా అలాగే మెదడుకు అవసరమయ్యే మెగ్నీషియం ఆకకూరల్లో చాలా ఉంటుంది.

# నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే జిఎంఆర్ విజ్ఞప్తి

**– ఆర్డీవో కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు జీవోలను అమలుపరచండి..**

**– సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: శరవేగంగా అభివృద్ధి చెందిన పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని.. గత ప్రభుత్వ హాయంలో మంజూరైన రెవెన్యూ డివిజన్, పాలిటెక్నిక్ కళాశాల, రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు తగిన సిబ్బందిని కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను వివరించడంతోపాటు చేపట్టబోయే పనుల వివరాలను నివేదిక రూపంలో అందించారు. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నూతన కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటవుతుండడంతో ఇందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన చేయాల్సి వస్తోందని తెలిపారు. అభివృద్ధి పనులకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గానికి మంజూరైన రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యాలయాలకు సంబంధించి స్థలాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రిజిస్ట్రేషన్లు, ఆర్డిఓ కార్యాలయం పనుల కోసం నిత్యం పటాన్చెరు ప్రజలు జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పటాన్ చెరు: సీసీ రోడ్ నిర్మాణ పనులకు నిధులు విడుదల చేయండి



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతి నగర్, బండ్లగూడ, బాలాజీ నగర్, ఆల్విన్ కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కోటి 20లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు.

# బాధిత కుటుంబానికి న్యాయం చేయండి:బీజేపీ నాయకులు ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీలో ప్రమాదవశాత్తు పారిశుధ్య నరసింహ మృతి చెందిన సంఘటన విధితమే. మంగళవారం ఉదయం బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బొల్లారం మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని అయన డిమాండ్ చేశారు.

# కలెక్టర్ పై దాడి.. స్పందించిన సీఎం రేవంత్

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ దాడి ఘటనపై సీఎం రేవంత్ స్పందించారు. 'ఈ రకమైన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా. దాడుల వెనుక ఎంతవారు ఉన్నా ఊచలు లెక్కపెట్టాల్సిందే. దాడులు చేయించిన వారిని చేసిన వారిని ఎవరిని వదలము. ఇలాంటి దాడులు %దీ=ా% హయంలో జరిగితే కేటీఆర్ సమర్థిస్తారా? అధికారులపై దాడులను %దీ=ా% ఎందుకు ఖండించదు. అలాగే దాడి చేసిన వారిని ఎలా పరామర్శిస్తారు. అంటే దాడులను ప్రోత్సహించేందుకే పరమర్శలా?' అని ప్రశ్నించారు.

# పొట్ట చుట్టూ కొవ్వుతో బాధపడుతున్నారా..!



ఇప్పుడున్న కాలంలో శారీరక శ్రమ తక్కువ మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అందువల్ల చాలామంది.. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.మరీ వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని పని చేయాల్సి వస్తోంది.దీని వల్ల ముఖ్యంగా బరువు పెరగడం, నడుము చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వంటి సమస్యలతో బాగా ఇబ్బంది పడుతున్నారు.అలాంటి వారికి బొప్పాయి చాలా బాగా ఉపయోగపడుతుంది. అంతేకాక బొప్పాయి రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇది మీ పొట్టను శుభ్రంగా చేయడమే కాకుండా..శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది.దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మనం తీసుకునే ఆహారం తొందరగా జీర్ణమవుతుంది.మరియు బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి కూడా అధికంగా లభిస్తాయి. ఇది అధిక బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. పొట్ట చుట్టూ పేరుకు పోయిన కొవ్వు, అధిక బరువు తగ్గించడానిక బొప్పాయి పండును ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం..బొప్పాయి

– పెరుగు: పొట్ట చుట్టూ కొవ్వు తో బాధపడేవారు ఉదయాన్నే టిఫిన్ బదులుగా పెరుగులో కట్ చేసిన బొప్పాయిని వేసుకొని తినాలి.కావాలంటే ఇందులో మరికొన్ని పండ్లను కూడా చేర్చుకోవచ్చు.ఇందులో వాడే పదార్థాలలో డైయేటరీ ఫైబర్స్ అధికంగా ఉండటం వల్ల పొట్ట చుట్టూ కొవ్వును వెన్నలా కరిగిస్తుంది.ఇందులో నానబెట్టిన డ్రై ఫ్రూట్స్ కూడా తీసుకోవచ్చు. ఇది తింటే చాలా సేపు కడుపు నిండుగా ఉంటుంది.తినాలానే కోరికను తగ్గిస్తుంది. పాలు – బొప్పాయి: ఉదయాన్ని ఎక్కువగా టిఫిన్ తినాలనిపిస్తే బొప్పాయి తినొచ్చు. ఒక గ్లాసు క్రీమ్ పాలతో బొప్పాయి కలిపి తీసుకోవాలి. దీనితో మీకు ప్రొటీన్లు పుష్కళంగా అంది, కడుపు నిండిన భావన కలిగి చాలా సేపు తినాలానే కోరికను పుట్టించదు. ఇంకా ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీంతో నడుము సన్నగా అవ్వడమే కాకుండా బరువు తగ్గొచ్చు.

# డయాబెటిస్ బాధితులు ఈ పప్పులు ఓ వరం..



పప్పుల్లో అధిక పరిమాణంలో ప్రొటీన్ ఉంటుంది. ప్రొటీన్ కోసం పప్పులు తినమని వైద్యులు తరచుగా రోగులకు సలహా ఇస్తుంటారు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా పప్పులు తినాలి కదా..మరి మధుమేహ వ్యాధిగ్రస్తులు పప్పులు తినాలా వద్దా అనేది నిపుణుల ఏమంటున్నారు..? అవి తినాలంటే, ఏ పప్పు వారికి మేలు చేస్తుంది..? ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం ద్వారా మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితులు ఉన్నవారికి . కానీ అవి ఎలా సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేసుకునేందుకు వైద్యుల సలహా ఇచ్చే నిర్దిష్ట పప్పులు ఏమైనా ఉన్నాయా? మధుమేహ వ్యాధిగ్రస్తులకు కొన్ని పప్పులు ఎలా మంచివి..? 2030 నాటికి మధుమేహంతో జీవిస్తున్న వారి సంఖ్య 643 మిలియన్లకు చేరుతుంది. 2045 నాటికి 783 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక. ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ యొక్క ఏడీఎఫ్ డయాబెటిస్ అట్లాస్ టెన్త్ ఎడిషన్ 2021లో ప్రకారం, ఈ పెరుగుదల వెనుక ఉన్న ముఖ్య అంశాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. స్థూలకాయంతో పాటు సమతుల ఆహారం తీసుకోకపోవడం మధుమేహానికి ప్రధాన కారణమని వైద్య నిపుణులు అంటున్నారు. జనాభాలో ఎక్కువ భాగం శాఖాహారం తినేవారని వైద్య నిపుణులు అంటున్నారు. ప్రపంచ మధుమేహ రాజధానిగా భారత్ మారుతోందని తాజా లెక్కలు చెబుతున్నాయి. డయాబెటిస్ డైట్ ప్లాన్‌లో పప్పు ధాన్యాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అయితే వీటికి ప్రోటీన్ మూలంగా ఉండటమే ముఖ్య కారణం. అధిక ఫైబర్, ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా కాయధాన్యాలు నెమ్మదిగా జీర్ణమవుతాయని పరిశోధనలో తేలింది. శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్లస్ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. కాయధాన్యాలు ఫైటోకెమికల్స్ (సపోనిన్లు , టానిన్లు) కూడా కలిగి ఉంటాయి. పప్పు తినడం వల్ల రక్తపోటు మెరుగుపడుతుందని పరిశోధనలు కూడా చెబుతున్నాయి.మధుమేహం ఉన్నట్లయితే పప్పు దినుసులను తెలివిగా ఎంచుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. నువ్వులు తినడం చాలా మంచిదని అంటారు. ఇది కొలెస్ట్రాల్ పెరగడాన్ని నియంత్రిస్తుంది. అంతేకాదు బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అదే సమయంలో, మీరు మినుములను కూడా తినవచ్చు. ఇది మీకు శక్తిని ఇస్తుంది. ఇది కాకుండా, మీరు పెసర పప్పు కూడా తినవచ్చు. ఇందులో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. అయితే ఈ విషయంలో మీరు మీ వైద్యుడని ఓసారి సంప్రదించడం కూడా అవసరం. ఎందుకంటే మీ రక్తంలో చెక్కర స్థాయి ఎలా ఉందో మీ వైద్యుడు మాత్రమే చెప్పగలరు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి మీకు తగిన పప్పులను ఎంచుకోవడంలో మీ వైద్యుడు మాత్రమే సూచించగలడు. పప్పులు చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండవచ్చు.. అయితే అలా అని మీరు పప్పులను ఎక్కువగా తినవచ్చని దీని అర్థం కాదు. పప్పు దినుసులను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, పేగు సంబంధిత సమస్యలు తలెత్తుతాయని మాత్రమే గుర్తుంచుకోవాలి.

# మధుమేహానికి అద్భుత డ్రింక్..!

జీలకర్ర నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. జీర్ణ సమస్యలతో పాటు ఇది చర్మానికి, మధుమేహానికి కూడా ఉపయోగపడుతుంది. జీలకర్ర నీరు రుచిలో కూడా అద్భుతంగా ఉంటుంది.ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రోజూ ఉదయాన్నే జీలకర్ర నీరు తాగితే కడుపు సంబంధిత వ్యాధులు దరిచేరవు. మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది. కొలెస్ట్రాల్ సమస్య కూడా దూరమవుతుంది. ఇందుకోసం ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తాగడం అలవాటు చేసుకోవాలి. జీలకర్ర నీరు కూడా ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మీకు గ్యాస్ సమస్య, జీర్ణ సమస్యలు ఉంటే.. అప్పుడు జీలకర్ర నీరు ప్రయోజనకరంగా ఉంటుంది.

ఇది ఇంటి నివారణగా కూడా ఉపయోగించబడుతుంది. జీర్ణ సమస్యలకు జీలకర్ర నీరు దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఎందుకంటే జీలకర్రలో గ్యాస్ట్రిక్ వ్యతిరేక రసాయనాలు ఉంటాయి. ఇది అపానవాయువు, త్రేనుపు, మలబద్ధకం, గ్యాస్ సమస్యను తొలగిస్తుంది. జీలకర్ర నీటిని తాగడం వల్ల కడుపు క్లియర్ అవుతుంది. పేగులకు మంచిదని భావిస్తారు. కాబట్టి, ఇంట్లో ఎవరికైనా జీర్ణ సమస్యలు ఉంటే, ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తాగండి. జీలకర్ర నీటిని తాగడం వల్ల బరువు తగ్గుతారు. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది.. కొవ్వును కాల్చేస్తుంది. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల అధిక పొట్ట కొవ్వు తగ్గుతుంది. జీర వాటర్ అలవాటు..షుగర్ లెవెల్స్‌ని మెయింటెయిన్ చేస్తుంది. కాబట్టి డయాబెటిక్ పేషెంట్లు కూడా జీలకర్ర నీరు అలవాటు చేసుకోవచ్చు. అంతేకాకుండా, దాని యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాల కారణంగా, జీలకర్ర శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. నానబెట్టిన జీలకర్రను రాత్రంతా తినవచ్చు. ఇందులో కూడా నష్టమేమీ లేదు. ఉదయం పూట ప్రతిరోజూ జీలకర్ర నీళ్లను క్రమం తప్పకుండా తీసుకోవాలి. దీని వల్ల జీర్ణక్రియ బాగుంటుంది. బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. జీలకర్ర నీటిని ప్రతి రోజూ తీసుకోవడం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలున్నాయి. జీర్ణక్రియకు దోహదపడతాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. భాడీ మెటాబాలిజంను పెంచుతాయి. బాడీని డిటాక్సిఫై చేస్తాయి, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి..రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

# నల్ల జీలకర్ర ఆరోగ్య ప్రయోజాలు..

దేశంలో జీలకర్రను ఉపయోగించని వంటగది లేదంటే అతిశయోక్తి లేదు. జీలకర్ర ఆహార రుచిని పెంచుతుంది. అంతేకాదు.. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. చలికాలంలో మనుషుల్లో రోగనిరోధక శక్తి సాధారణంగా తగ్గిపోతుంది.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జీలకర్ర శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది.దీన్ని తీసుకోవడం వల్ల అనేక ఉదర సంబంధిత సమస్యలు నయమవుతాయి. దీంతో పాటు, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. జీలకర్రలో నల్ల జీలకర్ర చాలా మంచి ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఇది సాధారణ జీలకర్ర కంటే ఎక్కువ ప్రయోజనకరమైనదని రుజువైంది.

నల్ల జీలకర్ర గుండెకు చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. గుండె సమస్యలతో బాధపడేవారు దీని నూనెను వేడి నీళ్లలో లేదా టీలో కలుపుకుని తాగడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.నల్ల జీలకర్ర బరువు తగ్గడానికి కూడా ఉపయోగిస్తారు. దీని నూనెలో తేనె, వేడి నీళ్లలో కలిపి తాగడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. దీంతో ఊబకాయం సమస్యను దూరం చేసుకోవచ్చు.చర్మం, మొటిమల సమస్యలు ఉంటే.. నల్ల జీలకర్ర రసాన్ని నిమ్మరసంలో కలిపి రాసుకుంటే చర్మం మృదువుగా మారుతుంది. మొటిమలు కూడా తగ్గిపోతాయి. సరికాని జీవనశైలి, క్రమరహిత ఆహారపు అలవాట్ల కారణంగా.. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు కడుపునొప్పి, అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. నల్ల జీలకర్ర నీరు ఈ సమస్యలను తొలగిస్తుంది. దీని వినియోగం జీవక్రియను బలపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.జీర్ణక్రియలో సమస్య ఏర్పడినప్పుడు.. శరీరంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోతుంది. దాని కారణంగా, శరీర బరువు వేగంగా పెరగడం ప్రారంభమవుతుంది. నల్ల జీలకర్ర కొవ్వును కరిగించి, ప్రేగు కదలికల ద్వారా బయటకు పంపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.నల్ల జీలకర్ర నీరు శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి పనిచేస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. కాలానుగుణ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒక వ్యక్తికి జలుబు, ఇతర ఏవైనా సమస్యలుంటే నల్ల జీలకర్ర తీసుకోవడం ద్వారా ఉపశమనం లభిస్తుంది. కోరింత దగ్గు, బ్రోన్కైటిస్, అలెర్జీ వంటి శ్వాసకోశ వ్యాధులకు వ్యతిరేకంగా ఇది చాలా అద్భుతంగా పని చేస్తుంది.

# రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

-మొదటిపేజీ తరువాయి

మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు.



**ఫిర్యాదు చేయొచ్చు..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**నిబంధనలు పాటించని వారిపై కొరడా..**

మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు.

**రోగులకు నాణ్యమైన మందులు..**

ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ(డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ విబి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజం, గుండాయిజం చేస్తే.. తాట తీస్తాం

-మొదటిపేజీ తరువాయి

పరిగణిస్తోందని తెలిపారు. ఈ దాడి చేసేందుకు 10 రోజుల ముందు నుండి ఎవరు ఎలా ప్లాన్ చేశారో త్వరలో బయట పెడుతామన్నారు.

**ఓ పథకం ప్రకారం దాడి..**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని.. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అయితే పథకం ప్రకారం కొందరు అమాయక రైతులను రెచ్చగొట్టి ఈ దాడి చేయించారని మంత్రి ఆరోపించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ ఇప్పటికే చేపట్టిందని తెలిపారు.

**బీఆర్ఎస్ నేతలపై ఫైర్..**

ఈ అమానుష కాండకు పాల్పడిన కుట్రదారులు ఎవరో విచారణ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామిక స్ఫూర్తితో ముందుకు వెళ్తుందని చెప్పారు. కానీ అధికారం పోయిందనే ఆక్రోశంతో తమ ప్రభుత్వం మంచి పని చేస్తున్న అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యవహారశైలిని ఈ సందర్భంగా డి. శ్రీధర్ బాబు ఎండగట్టారు.

**అన్ని విషయాలు త్వరలోనే బయటకు వస్తాయి..**

రాష్ట్రాభివృద్ధి కోసం తాము వేసే ప్రతి అడుగులో ఇబ్బంది



పెట్టే ప్రయత్నం అయితే చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఆయన మండిపడ్డారు. జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేద్దామంటే బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటన వెనుక ఎవరున్నారో, రాష్ట్రాభివృద్ధి కాకుండా చేయాలని ఎవరు చూస్తున్నారో అన్ని విషయాలు త్వరలోనే బయటపెడుతామన్నారు. అలాగే ఈ దాడి ఘటనలో ఎవరి వైఫల్యమున్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**వారసత్వంగా ఇచ్చిన కేసీఆర్..**

ఏ అంశాన్ని రాజకీయం చేయాలనే ఆలోచన తమకు లేదని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు బల్లగుద్ది మరి చెప్పారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ ఎందుకు వెళ్లారో తమకేం తెలుసునన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు.. ఆ పార్టీకి ఏటీఎంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఆర్థిక సంక్షోభం సృష్టించారని.. దానిని తమకు వారసత్వంగా ఇచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

**అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం..**

జార?ండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని మంత్రి శ్రీధర్ బాబు జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఉదయం మాట్లాడితే... బీజేపీ సాయంత్రం మాటాడుతుందంటూ ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటై కాంగ్రెస్ పార్టీపై దాడికి దిగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్‌లోని లగచర్లలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేస్తే.. పదివేల మందికి ఉపాధి కలుగు తుందన్నారు. అయితే ప్రజల పేరు చెప్పుకొని బీఆర్ఎస్ నేతలు తెగ బాధ పడుతున్నారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం..**

జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై మంత్రి డి. శ్రీధర్ బాబు స్పందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి సంక్షేమానికి తాము ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. ఇప్పటికే జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# రేవంత్ నిన్ను వదలను..

**న్యూఢిల్లీ :** ఢిల్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమృత్ పథకం అవినీతిపై కేంద్రానికి కేటీఆర్ ఫిర్యాదు చేశారు. మంగళవారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మనోహర్ లాల్ కట్టర్‌ను కలిసిన కేటీఆర్.. ముఖ్యమంత్రిగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

**చర్యలు ఎందుకు తీసుకోరు..**

అనంతరం కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... రాహుల్ గాంధీ క్రోనీ క్యాపటలిజం, అవినీతి గురించి మాట్లాడుతున్నారని.. కొందరు పారిశ్రామికవేత్తలు అధికారవర్గానికి దగ్గరగా ఉండి లక్షల కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపిస్తున్నారు... కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో సరిగ్గా ఇలాగే జరుగుతోందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారిందని ప్రధాని అన్నారని చెప్పారు. అలాగే తెలంగాణలో (రాహుల్–రేవంత్) ట్యాక్స్ వసూలు చేస్తున్నారని కూడా ఆరోపించారన్నారు. “నేను ఆధారాలు తీసుకొచ్చి మీకు అందించాను. అయినా సరే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు” అని కేటీఆర్ ప్రశ్నించారు.

**ఇటు బావమర్దికి.. అటు అల్లుడు కోసం**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వందల కోట్ల రూపాయల కాంట్రాక్ట్‌ను తన సొంత బామ్మర్దికి అప్పగించారని.. రేవంత్ రెడ్డి తన సొంత బామ్మర్దికి అమృత్ పంచి, అల్లుడి కోసం కొడంగల్‌లో ఫార్మా కంపెనీ పెడుతున్నారని.. ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రజలను వంచించి ఎన్నికల హామీలు అమలు చేయకుండా మహారాష్ట్ర ఎన్నికల్లో రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ కు ఏటీఎం లాగా మారిందని స్వయంగా ప్రధాని ఆరోపించారని.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దీనిపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కింద పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 4 వేల కోట్ల పనులు కట్టబెడుతున్నారని... దీనిపై కూడా కేంద్రం విచారణ



జరపాలని డిమాండ్ చేశారు.

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినేలా**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిబంధనలు ఉల్లంఘించినందుకు పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో కేంద్ర ఎన్నికల సంఘం మరిన్ని చెక్ పోస్టులు పెట్టాలని... తెలంగాణ నుంచి మహారాష్ట్ర ఎన్నికలకు డబ్బులు వెళుతున్నాయని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు ఒక్కరు కూడా తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు నోరు విప్పడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి అనుభవరాహిత్యం వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు నాలుగు కార్పోరేషన్లుగా విభజించాలని చూస్తున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాగా.. అధికార దుర్వినియోగం, అవినీతి నిరోధక చట్టాలను ఉపయోగించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కేటీఆర్ కోరారు. అర్హత లేకపోయినా సీఎం బావమరిది శోధా కంపెనీకి రూ. 1,137 కోట్ల పనులు అప్పగించారని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి తన బావమరిదికి కేటాయించిన పనులపై పారదర్శకంగా విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

అమృత్ పేరుతో బావమరిదికేమో అమృతం పంచి...కొడంగల్ వాసులకు మాత్రం విషం పంచుతానంటే ప్రజలు తిరగబడ్డారు. మీ అల్లుడు గారి ఫార్మా కంపెనీ కోసం మీరు కొడంగల్ ను బలి పెట్టే పనిచేస్తున్నారు. అందుకే ప్రజలు తిరగబడ్డారు. రుణమాఫీ, రైతుబంధు, ఫించన్ల పెంపు, తులం బంగారానికి మాత్రం పైసలు లేవు. కానీ సిగ్గు లేకుండా మహారాష్ట్ర ఎన్నికల్లో రూ. 300 కోట్లు పెట్టి ప్రకటనలు ఇచ్చేందుకు పైసలు ఉన్నాయి. తెలంగాణ ప్రజల సొత్తు మీ అబ్బ సొత్తు, మీ రాహుల్ గాంధీ సొత్తు అన్నట్లు...చేయని పనులను చేసినట్లు ప్రకటనలు ఇచ్చుకున్నారు. రాహుల్ గాంధీయేమో తెలంగాణలో మహిళలకు రూ. 2500 ఇస్తున్నామంటున్నారు. ఒక్క మహిళకైనా రూ. 2500 ఇచ్చినట్లు రాహుల్ గాంధీ నిరూపిస్తారా? మహారాష్ట్ర ఎన్నికల్లో గెలిచేందుకు తెలంగాణలో చేయని పనులు చేస్తున్నామని అబద్దాల మీద అబద్దాలు చెబుతున్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడితే క్రోనీ క్యాపిటలిజం గురించి మాట్లాడాతారు. కానీ తెలంగాణలో ఆయన పార్టీ ముఖ్యమంత్రే పెద్ద ఎత్తున ప్రాజెక్ట్‌లను క్రోని క్యాపిటలిజం చేస్తూ తన వారికి అప్పగిస్తున్నారు. నెల రోజుల క్రితమే అమృత్ టెండర్లకు సంబంధించి తెలంగాణలో జరిగిన స్కామ్ కు సంబంధించి వివరాలతో కేంద్ర మంత్రికి లెటర్ రాయటం జరిగింది. అమృత్ స్కీం లో భాగంగా తెలంగాణలో దాదాపు రూ. 8,888 కోట్ల పనులకు టెండర్లను పిలిచారు. దీనికి సంబంధించి రాహుల్ గాంధీ, అదే విధంగా బీజేపీ నేతలకు ప్రశ్నించేందుకు ఢిల్లీకి వచ్చాను. బీజేపీ నేతలు మాట్లాడితే క్రోనీ క్యాపిటలిజం అని అంటుంటారు. మరి దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు. ఈ స్కామ్ కు సంబంధించిన పూర్తి వివరాలతో నేను కేంద్రమంత్రికి నిన్న వివరాలను అందజేశాను. ఈ స్కామ్ కు సంబంధించి పూర్తి పారదర్శక విచారణ జరిపి అక్రమాలు జరిగితే వెంటనే టెండర్లను రద్దు చేయాలి. అవసరమైతే సీవీసీ గానీ ఇంకా ఏ సంస్థలతో విచారణ జరిపిస్తారో జరిపించండని అన్నారు.

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వచ్చి అబద్ధాలు చెప్పారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు ముంబైలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి, ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ చెప్పిన మోసాలను వెల్లడించేందుకే తాను మహారాష్ట్రకు వచ్చానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 99 శాతం హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు ఇలా అందరూ మోసపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడీ తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో, అదే తరహాలో మహారాష్ట్రలో కూడా ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని ఆరోపించారు. 'ఆర్ఆర్' ట్యాక్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచి తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చు పెడుతున్నారన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, అప్పులు కట్టవద్దని చెప్పి... ఇప్పుడు వారిని మోసం చేశారని మండిపడ్డారు. ఒక్క ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేయలేదు... కానీ హైదరాబాద్‌లో మాత్రం మూసీ పేరుతో దశాబ్దాలుగా ఉంటున్న వారిని గెంటి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రకు వచ్చి అమలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని... కానీ ఒక్క నోటిఫికేషన్ రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని నిరూపిస్తానంటే ముంబై ప్రెస్ క్లబ్ ఎదుట తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను బీఆర్ఎస్ లూటీ చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు.

## పల్లెల్లో స్థానిక సందడి

-మొదటిపేజీ తరువాయి

వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా ఏ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం సైతం సిద్ధ మవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ.**

పంచాయతీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలను ప్రభుత్వం సంక్రాంతి పండుగ లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. దీంతో పాటు ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోంది. ఈ సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ణయించనుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు చేపట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ప్రజల్లోకి ఆశావాహులు:**

త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజామాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్ లే 90శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.

## ఇక దబిడి...దబిడే

-మొదటిపేజీ తరువాయి



7వ తేదీ నాటికి ఏడాది పూర్తి చేసుకుంటుంది. అప్పటినుంచి దద్దరిల్లిపోవాల్సిందేనంటోంది బీఆర్ఎస్. అధికార పార్టీ వైఫల్యాలపై మరింత బలంగా పోరాడాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఆందోళనలు, సభలు, సమావేశాలతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్లాన్ చేస్తోంది. ఆరు గ్యారెంటీలు.. 420 హామీల కథేంటని ఇప్పటికే..అధికార పార్టీని కార్నర్ చేస్తోంది బీఆర్ఎస్. ఓవైపు కేటీఆర్..మరోవైపు హరీశ్‌రావు..పార్టీ ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలపై గళం వినిపిస్తున్నారు. అయితే పూర్తిస్థాయి ఆందోళనలకు బీఆర్ఎస్ రెడీ అవుతోన్నట్లు తెలుస్తోంది. రుణమాఫీ, 4 వేల పెన్షన్, మహిళలకు నెలకు 2500, ఉద్యోగాల భర్తీపై గట్టిగనే పోరాడాలని ఫిక్స్ అయ్యారట. డిసెంబర్ 7నాటికి రేవంత్ సర్కార్ ఏర్పడి ఏడాది అవుతుందని అప్పటి నుంచి అసలు సీన్ ఏంటో చూపిస్తామంటున్నారు గులాబీ నేతలు. బాస్ కూడా రంగంలోకి దిగుతారని..అప్పుడు అధికార కాంగ్రెస్‌కు ఆందోళనల రుచేంటో చూపిస్తామంటున్నారు. ప్రజల సమస్యలపై ప్రజాక్షేత్రంలోనే ఉండేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది బీఆర్ఎస్. 11 నెలలుగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న గులాబీ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఓ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. ఏడాది కాలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ సంవత్సరికం పేరుతో సభ నిర్వహించాలన్న యోచనలో గులాబీ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యేకంగా పాటలు కూడా సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక బృందం పాటల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు..వాటి అమలు, ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ సమయంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సాంస్కృతిక బృందాలతో ప్రత్యేకంగా వీడియోలు రూపొందించే పనిలో గులాబీ నేతలు ఉన్నట్లు చెబుతున్నారు. షార్ట్ ఫిలిమ్స్ రూపొందించి ప్రభుత్వం ఏయే రంగాల్లో విఫలమైందో వివరించే ప్రయత్నం చేస్తున్నారట. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం రంగం ఎలా ఉండే..ఇప్పుడెలా ఉంది.? ఐటీ పరిస్థితి ఏంటి.? ప్రభుత్వ పథకాల అమలు ఎలా ఉంది.? రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో ప్రభుత్వ వైఫల్యాలు ఎలా ఉన్నాయి..ఇలా అన్ని అంశాలు ప్రజలకు అర్థమయ్యేలా సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం చేయబోతున్నారట. అందుకోసం ఇప్పటికే వ్యూహాలను సిద్ధం చేసి పెట్టినట్లు సమాచారం. రెండు విడతల బీఆర్ఎస్ పాలనను వివరిస్తూ? ప్రస్తుత ప్రభుత్వ విధానాలు ఎండగట్టే విధంగా కార్యాచరణను రెడీ చేసినట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ వన్ ఇయర్ పాలనపై బిగ్ ప్రొటెస్ట్ చేపట్టి..ఆ తర్వాత మరింత దూకుడుగా వెళ్లాలని గులాబీ పార్టీ భావిస్తోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794